
ప్రజాజ్యోతి
ఖమ్మం
శనివారం 17-2-2024 పేజీలు : 6

### అంగరంగ వైభవంగా శ్రీ కుసుమహరి నాథ

# కళ్యాణ మహోత్సవం

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ కుసుమహరినాథ వివాహ మహోత్సవం ప్రత్యేక మంగళ వాయిద్యాల నడుమున ప్రధాన అర్చకులు బుర్ర సుందరాచార్యుల అధ్యక్షతన జరిగింది, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ కుసుమ హరినాధులకి , శ్రీ సీతారామ లక్ష్మణులకి పట్టు వస్త్రాలను తిరుమలాయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు సమర్పించారు. వివాహ అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ కుసుమ హరనాథ దంపతుల విగ్రహాలను ఊరేగిస్తూ ప్రసాదాలు పంచిపెట్టారు, దేవాలయ ప్రాంగణంలో జరిగే జాతరకు ఇతర గ్రామాల, మండలాల ప్రజలు వందలాదిగా తరలివచ్చారు.

## బ్యాంకులు రైతులకు సకాలంలో

# రుణాలను అందించాలి

### అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి16 (ప్రజా జ్యోతి) :** బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు త్వరితగతిన చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. 2023-24 వార్షిక ఋణ ప్రణాళికలో ఇప్పటివరకు 2881 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1284 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 29 కోట్లు, గృహ ఋణాలుగా 35 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యత రంగాలకు మొత్తంగా 6135 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 2648 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 8783 కోట్లు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్ లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్ధిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ వైభవ్ వ్యాస్, నాబార్డ్ డిపిఎం సుజిత్‌కుమార్, ఎస్బిఐ సి.ఎం వెంకటేశ్వరరావు, ఎపిజివిబి ఆర్ఎం విజయ్ భాస్కర్ గౌడ్, యూబీఐ సీనియర్ మేనేజర్ సూర్యనారాయణ, డిసిసిబి సిఇఓ అబీద్‌రెహమాన్, డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:** తెలంగాణ అసెంబ్లీలో జరిగిన చర్చల్లో భాగంగా శుక్రవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సింగరేణి మండల పలు సమస్యలపై చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి గిరిజన గ్రామాలకు ప్రధానంగా ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతుల పంట పొలాల్లో బోర్లు వేసి,బోర్లుకు , విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని -ఐటీడీఏ ద్వారా రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు. అదేవిధంగా -సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న సింగరేణి మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి, షేప్ నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారని ఆయన వర్గీయులు తెలిపారు.

# సేంద్రీయ పద్ధతిలో మిర్చి సాగు మేలు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల




**కూసుమంచి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి** కూసుమంచి తిరుమలయపాలెం ఖమ్మం రూరల్ రఘునాథపాలెం మండలాల రైతులకు బయ్యర్స్ కు డిజిటల్ గ్రీన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బయ్యర్ మరియు సెల్లర్ మీట్ ఖమ్మంలోని ఎస్ పార్క్ హోటల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పురుగుమందులు ఎరువులు తక్కువగా వినియోగించి నాణ్యమైన ఉత్పత్తి సాధించాలని సేంద్రియ పద్ధతిలో మిర్చి సాగు చేసి నాణ్యమైన ఉత్పత్తి సాధించి రైతులకు ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. డిజిటల్ గ్రీన్ వారు కృత్రిమ మేధస్సు ఆధారిత సూచనలు రైతులకు అందజేసి వారి యొక్క మిర్చిని ఫామ్ గేట్ దగ్గర కొనుగోలు చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు .జిల్లా ఉద్యాన అధికారి అనసూయ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అధికంగా మిర్చి పంట సాగు చేస్తున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో డిజిటల్ గ్రీన్ మరియు వ్యవసాయ, ఉద్యాన శాఖలు సాగు బాగు కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మిర్చి కొనుగోలుదారులు మరియు ఖమ్మం జిల్లా లోని కూసుమంచి ఖమ్మం రూరల్ తిరుమల పాలెం రఘునాథ్ పాలెం మరియు మెహబూబా జిల్లాలోని రైతులకు వారి యొక్క మిర్చి నమూనాలను తీసుకొని వచ్చి నాణ్యతను రేటును నిర్ణయించే ఒక ప్లాట్ఫార్మ్ గా ఈ యొక్క సమావేశాన్ని వినియోగించుకోవాలని డిజిటల్ గ్రీన్ వారు సాగు బాగు రాష్ట్ర కన్సల్టెంట్ భాష తెలిపారు .ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర , పిడి,ఎమ్ఐపి రమణ ,మరిపెడ ఏడిఏ శోభన్ బాబు, మార్కెటింగ్ అధికారి అబ్దుల్ కలాం, డిజిటల్ గ్రీన్ కోఆర్డినేటర్ నరేంద్ర, ఏవోలు సీతారాంరెడ్డి, వాణి ,నాగేశ్వరరావు డిజిటల్ గ్రీన్ జిల్లా కోఆర్డినేటర్ యశోద, ఏ.జీ.ఎం నాబార్డ్ అధికారి సుజిత్ కుమార్, ఏ ఈ ఓ లు రైతులు కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలో సార్వత్రిక సమ్మె విజయవంతం



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి16, ప్రజాజ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా- కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో భారత్ బంద్ ను సిపిఎం , సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజాపంద మాస్ లైన్ కాంగ్రెస్ పార్టీ సిఐటియు, ఐఎఫ్ టి యు మహిళా సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ ను నిర్వహించడం జరిగింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కిరాణా షాపులు, బ్యాంకులు, రైస్ మిల్లులు, ప్రభుత్వ ఆఫీసులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఈరోజు బంద్ నిర్వహించడం జరిగింది గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధారం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతున్నది.

దేశంలో యాట తొమ్మిది కోట్ల ఎకరాల్లోని పంటలు పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్నారు తెలంగాణ రాష్ట్రంలోనే గత పది సంవత్సరాల కాలంలో కరువులు, వరదల వల్ల 28,550 కోట్ల విలువ గల పంటలను రైతులు నష్టపోయారు. కార్పొరేట్ల ఆదేశాలకు లొంగిన కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాలు చేయడానికి నిరాకరిస్తున్నాయి. నేటి వరకు విత్తన చట్టం పార్లమెంట్లో పెండింగ్ లోనే ఉంది ఆ బిల్లును వెంటనే అమలు పరచాలని, అదేవిధంగా స్వామినాథన్ కమిటీ సిఫార్సు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలి, పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి, 60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలి, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి, విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించాలి, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించాలి, 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని, అదేవిధంగా 18 రకాల డిమాండ్స్ తో కూడిన ఈ భారత్ బంద్ పిలుపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో ప్రభుత్వ బ్యాంకులు అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, రామ సహాయం అరవింద్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి, సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి వశ పొంగు వీరన్న, బింగి రమేష్, నాగటి సురేష్, కోడి లింగయ్య, కొత్తపల్లి వెంకన్న, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల నాయకులు రాయల రాజకుమార్, ఆరెంపల వెంకన్న, కత్తుల మల్లయ్య, మీగడ సైదులు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు గోకినపల్లి సరోజన, రావిండ్ల ముత్తమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోళ్ల లింగయ్య, గుగులోత్ మోహన్, పత్తి నాగేశ్వరరావు, భాజ సత్యనారాయణ, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోలె పొంగు నాగయ్య, జిల్లా నాయకులు పేరం వెంకటేశ్వర్లు, అఖిల భారత కార్మిక సంఘాల ఐఎఫ్టియు జిల్లా నాయకులు అమ్మోజు బ్రహ్మచారి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ షబ్బీర్, డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సార్వత్రిక బందుకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**కూసుమంచి ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి**
దేశవ్యాప్త గ్రామీణ సార్వత్రిక బంద్ కు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలియజేయడం జరిగినది.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని.విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలి. ఆదాయపన్ను స్లాబులను కనీసం 8లక్షలకు సవరించాలి. కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్, పెన్షన్



ఫండ్ రెగ్యులేటర్ అండ్ డెవలప్మెంట్ అథారిటీ లను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ -2020 ని ఉపసంహరించుకోవాలి. విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయిం పులు పెంచాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మండవ.నర్సయ్య డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు టి.భాస్కర్, యం.రాణి,మండల బాధ్యులు డి.రవికిరణ్,బి.శంకర్, జె.భద్రు,పి.కృష్ణ, జుబేదా,శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# కారేపల్లి లో ప్రశాంతంగా బంద్

### స్వచ్ఛందంగా సహకరించిన ప్రజలు

**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి**
రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడేది లేదని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. రైతులకు మద్దతుగా అఖిలపక్ష ఆధ్వర్యంలో తలపెట్టిన భారత్ బంద్ కార్యక్రమం శుక్రవారం కారేపల్లి లో ప్రశాంతంగా కొనసాగింది. గత వారం రోజుల నుంచి ముందస్తుగానే భారత్ బంద్ విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించడంతో మండల కేంద్రంలోని దుకాణదారులు ఉదయం నుంచే స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు. అఖిలపక్ష నాయకులు ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సెంటర్లో నినాదాలు చేసుకుంటూ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేదొకటి నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. కనీస మద్దతు ధర చట్టం అమలు చేస్తామని చెప్పి నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. రైతులు చేసిన ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని చెప్పారని, నేటికీ కేసులు అలాగే ఉన్నాయని అన్నారు. కార్మికులకు ఉపయోగపడే చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ వ్యక్తులకు అవసరమైన చట్టాలను ప్రవేశపెడుతుందన్నారు. తమ నిరసనను తెలిపేందుకు ఢిల్లీకి బయలుదేరిన రైతుల పైన దమనకాండను కొనసాగిస్తూ అణచివేసేందుకు చూస్తుందన్నారు. సమస్య పరిష్కారానికి మార్గాలు వెతకకుండా ఇలా ఉద్యమాలు చేసేవారిని అణచివేసే ధోరణి ఎంత మాత్రం ప్రజాస్వామ్యంలో సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు భూక్యా వీరభద్రం, కే నరేంద్ర, కొండబోయిన నాగేశ్వరరావు, వై ప్రకాష్, గుగులోతు తేజ నాయక్, బోళ్ళ రామస్వామి, తలారి చంద్రప్రకాష్, ధారావత్ భద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, చెరుకూరి నరసయ్య, పుల్లకాని సత్తిరెడ్డి, గౌసుద్దీన్, వజ్జ రామారావు, తలారి దేవ ప్రకాష్, పోలగాని శ్రీనివాసరావు, సీతా మహాలక్ష్మి, తలారి విజయ, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణుక చౌదరిని మర్యాదపూర్వం కలిసిన తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, డైనమిక్ లీడర్ మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి రాజ్యసభ ఎన్నికల కు తెలంగాణ రాష్ట్రం నుండి నామినేషన్ పత్రాలను సమర్పించిన సందర్భంగా, రేణుకచౌదరిని హైద్రాబాద్ లోని వారి నివాసం లో తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి. ఇజ్రాయేల్ మాట్లాడుతూ శ్రీమతి రేణుక చౌదరి ఖమ్మం జిల్లాను ఎంతో అభివృద్ధి చేసిందని మున్ముందు కూడా ఖమ్మం జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించి టీఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడిస్తారని ఖమ్మం ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత లు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, మండల మైనార్టీ నాయకులు సయ్యద్. సైదా పప్పుల. నాగేశ్వరరావు, గుగులోత్. వీరన్న, కోంద్రు. మహేష్, నేతగాని. వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఏముల సీతక్క

**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :**



సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ %డ% చైర్మన్ నరాల సత్యనారాయణ 52వ డివిజన్ మహిళ నాయకురాలు అయినా ఏముల సీతక్క ను సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించారు . సీతక్క కరోనా టైంలో అందరికీ అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని . డివిజన్ మహిళలకు అండగా ఉంటూ ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతూ వారి మనలను పొందరాని అన్నారు . నన్ను గుర్తించి ఈ పదవి నాకు అప్పజెప్పినందుకు సఖి నిర్వాహకులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ముందు ముందు సఖి జాతీయ మహిళ మండలి ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని సీతక్క తెలిపారు . 100 మంది మహిళల సమీక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు .

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బాగం రూపా నాగేశ్వరరావు**

**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన పోలబోయిన వెంకన్న సతీమణి అయినటువంటి పుష్ప అనారోగ్యంతో గత ఐదు రోజుల క్రితం మరణించినది.వెంకన్న కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న మాదారం ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు వెంకన్న కుటుంబానికి రూ 5000 లు అదే విధంగా 50 కేజీల బియ్యం కారేపల్లి సి.ఐ.బి. తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పల రామారావుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుర్రం నరసయ్య, గుర్రం కిట్టు,ప్రదీప్, కావేటి నాగేశ్వరరావు,నాగండ్ల సీతయ్య, పోలబోయిన నరసింహారావు ,తిరుమలగిరి ప్రసాద్, ఎల్లబోయిన గణేష్, తిరుమలగిరి హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాపంగా బిజెపి ప్రభుత్వం

### తెలంగాణ కార్మిక రైతాంగ సమాచార సంఘం అధ్యక్షులు ఎస్కే జానీ

**బోనకల్ ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:**
కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగ ఢిల్లీలో రైతులు చేపట్టిన దీక్షకు మద్దతుగా శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమానికి తెలంగాణ కార్మిక రైతాంగ సమాచార సంక్షేమ సంఘ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే జానీ పాషా, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాయల కృష్ణవేణి ల ఆధ్వర్యంలో బంద్ కు సంఘీభావం తెలియజేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే జానీ మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు, వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు. భారత్ న్యాయ సంహిత, హిట్ %డ% రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని సంవరించలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు, ఇల్లు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని




కాపాడాలని, హమాలీ, కార్మికులు సంక్షేమ బోర్డును వెంటనే ఇవ్వాలని, విద్యా వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాదిక్ పాషా జిల్లా అధ్యక్షులు గొర్రెపాటి చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీ జలగం రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు షమీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మండల నాయకులు మహిళా సంఘం చల్ల ప్రతిభా రెడ్డి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 18న శివాలయంలో శ్రీ అభయ వరద సుబ్రమణ్యస్వామి (16) అడుగుల విగ్రహ ప్రతిష్ట



**ముదిగొండ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి)**
మండలపరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లి శివాలయంలో అభయ వరద సుబ్రమణ్యస్వామి 16 అడుగుల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 18న నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మునగలేటి రమేష్ శర్మ శుక్రవారం తెలిపారు, శివాలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మూడు రోజులపాటు మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలతోపాటు, సమీప గ్రామాల వాసులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ అభయ వరద సుబ్రమణ్యస్వామి విగ్రహ మహా కుంభాభిషేక ప్రతిష్ట మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## భోగ్ బండార్ పోస్టర్ ను ఆవిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :**



ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న వేడుకలు నిర్వహించనుండడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబరాలను ప్రారంభిస్తారని తెలిపారు. అంతా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి ఎస్సైకి ఘన సన్మానాలు

**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి**



కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావుకు సన్మానాలు వెల్లువెత్తాయి. కారేపల్లి ఎస్సై బదిలీ కావడంతో శుక్రవారం మండలంలోని ప్రజలు, ప్రముఖులు, ఆటో సంఘాల యూనియన్లు, రాజకీయ నాయకులు, ఇతర కుల సంఘాలు, విద్యార్థులు, యువత పోలీస్ స్టేషన్కు తరలివచ్చి ఎస్సై కు శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగిగా బదిలీ అనేది సర్వసాధారణం అయినప్పటికీ కారేపల్లి ఎస్సైగా రామారావు చేసిన సేవలు మండల ప్రజలను మరింత దగ్గర చేశాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ఇతర సమస్యలను తీర్చడంలో ముందున్న ఎస్సై బదిలీ కావడం మండల ప్రజలకు తీరని లోటుగా ఉండిపోతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ బదిలీ మాత్రమే జరిగిందని ఎప్పటికీ మండల ప్రజలను గుర్తుచుకుంటానని పేర్కొన్నారు. సుమారు 15 నెలల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇదేవిధంగా రాబోయే అధికారులకు సైతం సహకరించాలని కోరారు.

## ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :**
ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్లో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రిషిప్షన్ కేంద్రాల బాధ్యుల ఉత్తర్వులు సిద్ధం చేయాలన్నారు. పోలింగ్, రిషిప్షన్ కి వేరు వేరు సిబ్బందిని నియమించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ కేంద్రాల సిబ్బందికి తగు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఎంపిడివో లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. ఈసారి కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం వుండనునట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంబంధ భత్యం ముందుగానే అందజేయాలన్నారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమీషనింగ్ సందర్భంగా, స్ట్రాంగ్ రూంకి తరలింపు సందర్భంగా కారిడార్ రూఫ్ వుండేలా చూడాలని, రిషిప్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్ కు సంబంధించిన ఇవిఎం లు ఆ సెగ్మెంట్ కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారిగా కలర్ కోడ్ తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. పోలైన ఇవిఎం, బ్యాలెట్ లు సీఆర్పీఎఫ్ రక్షణతోనే తరలించాలన్నారు. సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, సెగ్మెంట్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, ఎన్నికల సరళిని నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్ టి, సెక్టార్ అధికారుల నియామకం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది డాటా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, పార్కింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, ప్రవేశం, నిష్క్రమణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం ల రవాణా సందర్భంలో భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు చేయాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, రాంబాబు, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, మధు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా అగ్నిమాపక అధికారి జయ ప్రకాష్, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక, రైతాంగ వ్యతిరేకి : సిపిఐ నేత బాగం హేమంతరావు



ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : మోడీ కార్మిక రైతు వ్యతిరేకి అని మోడీ విధానాలతో దేశ పరిస్థితులు అస్తవ్యస్తంగా మారుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మంజిల్లా వ్యాప్తంగా బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. సిపిఐ, ఏఐటియుసి, రైతు సంఘాల నేతృత్వంలో తెల్లవారుజాము నుంచే బంద్ను పర్యవేక్షించారు. బస్ డిపోవద్దకు చేరుకుని బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. విద్యా సంస్థలు, బ్యాంకులు మూతపడ్డాయి. ఆటో కార్మికులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఖమ్మంలో వామపక్షాలు కాంగ్రెస్, వివిధ కార్మిక సంఘాలు ప్రదర్శన నిర్వహించాయి. బాగం హేమంతరావు మాట్లాడుతూ గతంలో కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. మోడీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ కార్మిక హక్కులను హరించివేస్తూ కార్పొరేట్ శక్తుల జేబు సంస్థగా మారిందన్నారు. ప్రఖ్యాతిగాంచిన దేశీయ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారని హేమంతరావు ఆరోపించారు. కార్మిక హక్కులను రద్దు చేసి ఉద్యోగ భద్రత లేకుండా చేశారన్నారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వేసిన మోడీ పై నేడు జరిగిన బంద్ ద్వారా నిరసన వ్యక్తమైందన్నారు. దేశంలో 65 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు మోడీ నూతన సాగు చట్టాలను అమలులోకి తీసుకు వచ్చారన్నారు.

రద్దు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు రైతులపై నిర్బంధ కాండ అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో రైతులపై జరుగుతున్న అరాచకత్వానికి వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసనను చూసైనా తమ విధానాలను మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు సంఘం నాయకులు కొండవర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, ఎఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు ఎసి జానిమియా, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, పగడాల మల్లేష్, రావి శివరామకృష్ణ, పేరబోయిన మోహన్రావు, ఎండి జాకీరుద్దీన్, షేక్ ఇబ్రహీం, బోదా వీరన్న, షేక్ చాంద్పాషా తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ బిడ్డకు అరుదైన గౌరవం

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రాథోడ్ కి ఘన సన్మానం

**బోనకల్, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** అతనో మారుమూల ప్రాంతానికి చెందిన వ్యక్తి చిన్న తనం నుంచే నటన అంటే అమితమైన ప్రేమ,ఆ ప్రేమే అతన్ని సినీ ఫీల్డ్ వైపు అడుగులు పడేలా చేసింది.మొదట్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ మూవీ టీవీ ఆర్టిస్ట్ యూనియన్ సభ్యునిగా తెరంగేట్రం చేశాడు.అనతి కాలంలోనే ద్వితీయ స్థాయి సినీ నటులతో పరిచయం పెరిగింది.2022 వ సంవత్సరంలో మొదటి సారిగా పృథ్వీరాజ్ ప్యానెల్ నుంచి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి విజయం సాధించారు.తిరిగి మరలా ఈ నెల ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణ మూవీ%ఓ%టీవీ ఆర్టిస్ట్ యూనియన్ కు జరిగిన ఎన్నికల్లో బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ పృధ్వీరాజ్ ప్యానెల్ నుంచి రెండవసారి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి ప్యానెల్ లో తన సమీప ప్రత్యర్థి ప్యానెల్ సభ్యులపై 394 అత్యధిక ఓట్లు అఖండ విజయం సాధించి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం జరిగింది.వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ రాథోడ్ ను శుక్రవారం తన నివాసంలో బోనకల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ తమ ప్రాంతవాసి రాథోడ్ మూవీ%ఓ%టీవీ ఆర్టిస్ట్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని భవిష్యత్తులో ఈ మండల కేంద్రానికి సంబంధించి నటనపై ఆసక్తి ఉన్న యువతకు రాథోడ్



ద్వారా అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ పృథ్వి రాజ్ ప్యానెల్ ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ఆర్టిస్టులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో టీవీ మూవీ ఆర్టిస్ట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే సహాయ కార్యదర్శి మందా సత్యానందం,ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ పెంట్ సాహెబ్,మరస్కట్ల సంజీవరావు,నాగటి రాజశేఖర్, మాగి ముఖేష్,తగరం రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## జాఫర్ బావి పనులను పరిశీలించిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** ఈ రోజు స్థానిక 38 వ డివిజన్ ఖిల్లాలో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఈ పర్యటనలో భాగంగా ఖిల్లా పైన వున్న జఫర్ బావి అభివృద్ధి పనులను పరిశీలించి,నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని,నిర్మాణ పనులు వేగంగా జరిపించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా



యుగంధర్ మాట్లాడుతూ నాలుగు వందల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించిన ఖిల్లాను సందర్శించడం ఆనందంగా వుందని అన్నారు,ఇలాంటి చారిత్రక కట్టడాలను కాపాడుకుని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన అందరిదీ అని, ఖిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,భవిష్యత్తులో ఖమ్మం ఖిల్లాను ఒక మంచి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించి ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేశారని అన్నారు.ఈ

# కల్లూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్



**కల్లూరు ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు.శుక్రవారం కల్లూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు.స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు,అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు.రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు విషయంలో తాత్సారం చేయొద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూపోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు.కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు, ఎస్ఐ షాకీర్ పాల్గొన్నారు.

## ముదిగొండలో భారత గ్రామీణ బంద్ విజయవంతం

**ముదిగొండ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి)**




కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,రైతు,వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు,సిపిఐ(ఎం) ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన భారత గ్రామీణ బంద్ శుక్రవారం ముదిగొండలో విజయవంతమైంది.పలు వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసి వేశారు.ఖమ్మం– కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు బారిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్రంలోని మతతత్వ బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నష్టం కలిగించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు జీవన ఉపాధి లేకుండా వారిని వీధుల పలు చేసే,4 కార్మిక వ్యతిరేక బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని,మధ్యాహ్న భోజన వర్కలకు 22 నెలలుగా రావల్సిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శి దొనోజు లక్ష్మాచారి,చెట్టు బోయిన వెంకటేశ్వర్లు,వైస్ఎంపిపి మంకెన దామోదర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య,నాయకులు మందరపు వెంకన్న,పద్మావతి,ఇరుకు నాగేశ్వరరావు,చెన్న నాగరాజు,డివైఎఫ్ఐ మండల అధ్యక్షకార్యదర్శి బట్టు రాజు,మెట్టెల సతీష్,ఆటో వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బట్టు హనుమంతరావు,నెమలి సైదులు తదితరులు పాల్గొన్నారు.